
# శృంగార గంగాధరం

పోలంకి వెంకట రామచంద్రమూర్తి



## 1

ఆఫీసు హాలులోని గోడగడియారం రెండు గంటలు కొట్టింది. చిదంబరం లంచికి వెడదామని లేచి తోటి గుమాస్తా గంగాధరం వైపు చూశాడు.

గంగాధరానికి ఆ గంటలు వినబడలేదు, చిదంబరం తనని పిలుస్తున్నట్లూ అతడు గమనించలేదు.

"తదేక ధ్యానంగా అంత శ్రద్ధగా చదువుతున్నావు ఏమిటా ఫైలు? టిఫిన్ తినొచ్చాం చూదొచ్చుగా?" అన్నాడు చిదంబరం గంగాధరం తల ఎత్తకుండనే. "ఫైలు కాదోయ్" అన్నాడు.

"నవలా ఐతే? ... ఆఫీసు ఫైళ చాటున పెట్టుకు చదువుతున్నావన్నమాట! మేనేజరు పసిగట్టేడంటే కాన్ఫిడెన్షియల్ రిపోర్టులో రాస్తాడు జాగ్రత్త!"

"నవలాకాదు మేగజీనుకాదు, ఇది "జీవన సౌరభం" అని ఓ గొప్ప గ్రంధం, "సౌరభం" అంటే "సువాసన'' కదా, "సంసారం నిస్సారం" అని చప్పరించేసి జన్మవృధా చేసుకోకుండా, హాయిగా సుఖాన్ని ఆస్వాదించడం ఎలాగో ఈ రచయిత ఈ గ్రంధంలో తక్కగా వివరించాడు."

"జీవనసౌరభాని కేంగాని, కాంటీన్ లోంచి వస్తోన్న ఆ పకోడీల సౌరభాన్ని ఆస్వాదిద్దాం పదముందు. ఇప్పుడే వాయ తీస్తున్నట్లున్నాడు వేడి వేడివి తిందాం." అన్నాడు చిదంబరం.

"ఐతే నడు" అంటూ గంగాధరం లేచాడు అతను యాధాలాపంగా జేబులోకి చెయ్యి పోనిచ్చి, "అరె ఈవేళ మా ఆవిడ చిల్లర వెయ్యడం మరచిపోయింది"

"వేసిస్తానులే. జీతాల రోజు కదా అని మీ ఆవిడ వెయ్యడం మానివేసి ఉంటుంది"

"అన్నట్టు జీతాలిచ్చేరోజు కదూ." అనుకుంటూ గంగాధరం నడిచాడు.

"ఆ పుస్తకం ధ్యాసలోపడి సమస్తం మరచిపోయినట్లున్నావు. అంతా బాగుందన్నమాట ఆ 'జీవన సౌరభం,'

గంగాధరం మెచ్చుకుంటూ "మెల్లిగా అంటున్నావా ఇంకా? 'ఇరవై యేండ్లక్రితం గమత ఈ గ్రంధరాజం లభించి ఉంటే ఎంత బాగుండిపోను అనిపిస్తోంది చదువుతోంటే.'

"ఇప్పుడు నీకు యాభై యేళ్లు నిండే యనుకుంటా."

గంగాధరానికి కోపంవచ్చింది. "ఆఁ: యాభై యెక్కడవ్వుడే నలభై యేదేగా?"

"అలాగే అనుకుందాం. నలభై యేడులో ఇరవై తీసేస్తే ఇరవై యేడు—అంటే ఇది మాంచి పైలా పచ్చీస్ వయసులో చదవవలసిన గ్రంధరాజ మన్న మాట—ఐతే ఈ 'జీవన సౌరభం' కామ శాస్త్ర సంబంధమైన గ్రంధం కాదు కదా కొంపతీసి?"

కామశాస్త్ర మైతే మాత్రం కొంప మునిగేదేముంది చిదంబరం? కొక్కోకం, వాత్స్యాయన సూత్రాలు — ఇలాంటి మన సంస్కృత గ్రంధాలనుండే కాకుండా, హేవలక్ ఎల్లిస్, మేరీస్టోప్స్ వగైరా పాశ్చాత్యుల పుస్తకాలనుండి కూడా కొటేషన్సు ఇస్తూ మాంచి పసందుగా రాశాడులే." అన్నాడు గంగాధరం,

"ఆ పసందేదో చదువుకొని లొట్టలు వేసుకోడం తప్ప మనకు ఈ వయస్సులో ఉపయోగించేవి కావిలాంటి పుస్తకాలు. నాకూ నలభై యేడు దాటేయి నీకులాగే"

గంగాధరం కోపంగా "నాకు నలభై యేడు ఈ మధ్యనే వెడత"

"ఎపుడు వెళ్లినా ఒకటేలే. ఇరవై యేడేళ్ల సొంపూ, చేవా ఇప్పుడు మళ్లీ మనకు రమ్మంటే ఎలావస్తాయి?"

నడుస్తూన్న వాడల్లా గంగాధరం చటుక్కున ఆగి "అలా నిస్పృహ పడిపోవద్దు అనే ఆ గ్రంధంలో చెప్పేడు రచయిత... కొంచెం ఆగు. పరుగెత్తి వెళ్లి ఆ బుక్కు తెస్తా. ఆ పేరాగ్రాఫ్ చదివి వినిపిస్తే నీకే అర్ధ మౌతుంది" అని కాంటీన్ దాకా వచ్చిన వాడే—వెనుకకు మళ్లేడు.

చిదంబరం నిర్ఘాంత పోయి, ఆ బుక్కు కేం తొందరోయ్? ఇలా ఆలస్యం చేస్తే మనకే రోజు కాంటీన్లో ఏమీ మిగలదు" అన్నాడు.

అప్పటికప్పుడే ఆఫీసు హాలు మెట్లెక్కుతూన్న గంగాధరం, "ఈ లోగా నీవు కాంటీను వెళ్లి నాకో ప్లేటూ నీకో ప్లేటూ టిఫిను పుచ్చుకో. బాదం చెట్టుకిందకురా. తక్కిన వారి బెడద లేకుండా ఆ నీడలో కూర్చుని నీకు వినిపించడానికి వీలుగా ఉంటుంది" అంటూ లోనికిపోయాడు.

"ఇతగాడికి మతి చెడినట్లుంది!" అనుకుంటూ చిదంబరం క్యాంటీను ప్రవేశించాడు.

చిదంబరం ప్లేటులతో బాదంచెట్టు వద్దకు వచ్చేసరికి అక్కడ గంగాధరం' జీవనసౌరభాన్ని తెరచి సిద్ధంగా ఉన్నాడు. "కరకరలాడుతూ వేడి వేడిగా బహు పసందుగా ఉన్నాయి పకోడీలు!" అన్నాడు చిదంబరం.

గంగాధరం, "అంత కన్నా పసందైన ఈ వాక్యాలు విను" అంటూ చదవడం ప్రారంభించాడు. "వయస్సు మళ్లినదని దిగులు చెందవలదు. ఉత్సాహమున్నచో అరువది యేండ్లు ప్రాయమువాడు ఇరువదియేండ్లు పడుచువాని వలె సౌఖ్యమును పొందవచ్చును...."

చిదంబరం "ఆగు, ఇదేదో కాయకల్ప చికిత్సకు ఎడ్వర్టయిజ్‌మెంటులా ఉంది. కాకపోతే షష్ఠిపూర్తి ఐనవాడు ఇరవైయేళ్ల యువకునిలా సూచించడమేమిటి వానిబొంద?" అన్నాడు. గంగాధరం, "పూర్తిగా వినకుండా విమర్శించకు; ఈ గేయంలో రచయిత తన సందేశాన్ని ఎంతచక్కగా అందించాడో చూడు:.

'ఏదినమ్మిన కాదినమ్మే
మొదటపెట్టుము జీవితమ్మును,' —
అంతే కాదు; ఇదివిను:
'నిన్నను నిన్నటితోబులతో చేయుము
సమాధి నేటి ఉదయమొక సరిక్రొత్త
ప్రపంచమునకు పునాది.
"రచయిత ఉద్దేశమేమిటంటే—"

చిదంబరం అతగాణ్ణి వాక్యంపూర్తి చెయ్యనివ్వకుండా "ఏదీ, ఇలా ఇయ్యి" అంటూ ఆ పుస్తకాన్ని తీసుకున్నాడు. "ఓస్, ఈ బూతు బొమ్మల బుక్కునా నీవు ఇంతసేపూ మెచ్చుకుంటూంట? 'జీవనసౌరభం' అంటే ఏమిటో అనుకున్నాను. ఇదిగో ఇక్కడున్నదిచదువు. 'మా మదనకామేశ్వరి లేహ్యమును సేవించి తిరిగి యౌవన సౌఖ్యమును పొందుడు'అన్న ఎడ్వర్టయిజుమెంటు మిగిలిన పుస్తకం ఇది! ఇక ఈ రాతలకు మోసపోక 'కుంపటి అంటించుకోను; ఈ చెత్తబుక్కు మీ ఆవిడికిచ్చెయ్యి."

"ఎంతమాట అనేశావ్!" అనినొచ్చుకుంటూ గంగాధరం చిదంబరంక్రింద పడేసిన 'జీవనసౌరభా'న్ని తీసి జాగ్రత్త పరచుకున్నాడు.

## 2

గంగాధరం కుమార్తె లావణ్య ఆ రాత్రి తండ్రి ఇంటికింకా రాలేదేమని ఎదురు చూస్తోంది.

అతనిభార్య పార్వతి, ఇవేళ జీతం వచ్చే రోజుకదూ! సొమ్ము తీసుకుని మీనాన్న సరుకులు తీసుకు రావడానికి తిన్నగా బజారుకు వెళ్ళి ఉంటారు.... ఎందుకూ అంత ఆపేక్షగా అడుగుతున్నావ్?"

ఆ అమ్మాయి గునుస్తూ "ఎన్నిసార్లు చెప్పానమ్మా? మా కాలేజీవాళ్ళు ఎక్స్కర్షన్‌కి తీసుకు వెడుతున్నారు. టిక్కట్టుకు సొమ్ము కట్టడానికి ఇవేళ ఆఖరిరోజు. 'మీ యింటికి పట్టుకువచ్చి ఇస్తాను' అని చెప్పేను మాలెక్చరర్‌తో... నాన్న ఎప్పటికీ రావడంలేదు."

"ఆయన నీ మాట మరచిపోయి అంగడికి

# ఏడుపు

— శ్రీరంగం మహేశ్వర


ఎందుకలా ఏడుస్తావు
నీ కొడుకు పెళ్ళికాకనే కన్నుమూశాడనా.
ఇంకెందుకేడుస్తావు సంతోషించక,
బంధాలుదాటి బాధ్యతలను తెంచేసుకొని తిరిగి రాకుండా
వెళ్ళిపోయినవాడ్ని తలచుకొంటూ
ఉన్నామాత్రం ఏం ప్రయోజనమని
జూదపుమత్తులో జోగుతున్న దుర్బలుడు
పేదరికానికి ఐశ్వర్యానికి పేకలతో నిచ్చెన కట్టాలని
చూచిన నిర్భాగ్యుడు
నిరుద్యోగ నాటకాన ఒకపాత్రగ వెళ్ళిపోయి
జీవితపు పేకాటలో ఓడిపోయి పారిపోయి వాడెక్కడో
దాక్కుంటే
నిట్టూర్చక మరచిపోక ఇంకెందుకు ఈ ఏడుపు;
మాఅమ్మకూడా ఏడుస్తుంది,
నేను చస్తే
ఇంకా బిగ్గరగా, నీకన్నా ఘోరంగా
గుండెలు బాదుకొని తలను పగుల కొట్టుకొని
పొర్లిపొర్లి ఏడుస్తుంది.
ఏడ్వనీ...
మనసు చంపుకోక మమత పెంచుకొన్నందుకు
రక్తముపంచి కన్నందుకు
పాతికేళ్ళుదాటినా కూడు పెడ్తున్నందుకు
బ్రతుకు తెరువు చూపని చదువులు చదివించినందుకు
నేను ఒక జూదరినని తెలిసినా ప్రేమిస్తున్నందుకు.

వెళ్ళుంటారు... ఆదిసరేకాని అయన తెచ్చే జీతం ఇంటి ఖర్చులకే బొటాబొటీ అవుతోంది కదా. ఈ వినోద యాత్రకు వెళ్ళకపోతేనేం ఇప్పుడు? ఆ టిక్కట్టుకయ్యే సొమ్ముతో నీకు రెండు మంచి చీరలొస్తాయి."

"నాకు చీరలెందుకప్పుడే? మళ్ళీ పంజాబీ డ్రెస్సే కుట్టించు కుంటాను." అంది లావణ్య

"ఎప్పటి ముచ్చటప్పడిది: చీరలు కట్టే వయస్సు వచ్చాక చీరలే కట్టాలి" అంది పార్వతి.

"ఇప్పుడు ఆతర్కం ఎందుకులే" అంటూ లావణ్య ఓసారి మళ్ళీ వీధిగుమ్మం వద్దకువెళ్ళి తండ్రి వస్తున్నాడేమోఅని చూసింది.




## 3

గంగాధరం భార్య ఊహించినట్లు బజారుకే వెళ్ళేడు. కాని ఆమె అనుకున్నట్టు కిరాణా కొట్టువద్దకు కాకుండా బట్టలషాపు చేరుకు న్నాడు,

"మా దుఃఖానానికి దయచేసి తమరు చాలా కాలమయింది... మంచిరకం నూరునెంబరు పంచల చాపులొచ్చాయి. తియ్యమన్నారా?"

"నాక్కాదయ్యా ఆడవాళ్ళకి" అన్నాడు గంగాధరం.

"చీరలాండి? ఏరకం?"

"చీరలు కావయ్యా రెడీమేడ్ డ్రెస్సులు" అన్నాడు గంగాధరం.

"రకరకాల బ్లౌజులున్నాయి: చూపిస్తాను."

గంగాధరం "బ్లౌజులు కాదోయ్" అని ఆగి తడబడుతూ "కుర్తాలనీ, చుడీదార్‌లనీ ఇలాంటివేవో లేడీస్‌కి కొత్తఫేషన్లవీ వచ్చాయి కదూ"

"అవాండీ: అయితే ఈ షెల్ఫ్‌వద్దకుదయ చెయ్యండి... చుడీదార్‌లే కాదు,చూస్తారా? కాలేజీ అమ్మాయిలు చాలామంది బెల్‌బాటమ్స్ వేస్తున్నారిప్పుడు... స్ట్రెచ్‌పాంట్సు కూడా ఫేషనేనండి."

"గంగాధరం సేల్స్‌మన్ చూపిన స్ట్రెచ్ పాంట్‌ను పరిశీలిస్తూ రికాబులా ఒక్కొక్క కాలు కొననీ ఇదేమిటి?" అని ప్రశ్నించాడు

"పాంట్ తొడుక్కున్నాక ఈ రికాబులను అరికాళ్ళ కిందకు వచ్చేటట్లు అమర్చుకుంటే పాంటు సాగి బిగువు వంటిని అంటిపెట్టుకుని ఉంటుందండి."

"బాగుంది, దీని ఖరీదెంత?"

సేల్స్‌మను. ఆ పాంటుకు వేలాడుతూన్న వెలచీటీ చూసి "యాభై తొమ్మిది రూపాయల తొంభై ఐదు పైసలు" అన్నాడు.

"దీనిపై వేసుకునే కుర్తా ఎంతుంటుందో మరి"

"రకాన్నిబట్టి ఉన్నాయండి. ఈ పాంట్‌కి మాచ్ అయ్యేదయితే అరవై దాటుతుందండి"

"చూడవోయ్ మొదట... ఏమిటాలోచిస్తున్నావ్ " అన్నాడు గంగాధరం,

"మీ అమ్మాయి గారికి ఏ సైజువి సరిపోతాయా అని ఆలోచిస్తున్నాను,... తీసుకొచ్చి వారినే ఎన్నుకోమనడం మంచిదండి. అద్దాల గదిలోకివెళ్ళి సరియైన సైజు ఔనో కాదో చూసుకోవచ్చు." తాను కొనబోతున్న దెవరికో తికమక పడుతూ "ఏ సైజు కావాలో చెబుతాలే: అదుగో ఇదియ్యి సరిపోతుంది."

సేల్స్‌మను సందేహిస్తూ ఈ సైజు అమ్మాయిగారికి చాలా పెద్దదై పోతుందేమోనండి."

గంగాధరం కొంచెం చిరాకు కనపరుస్తూ "ఫరవాలేదయ్యా: అంతలూజుగా ఉందని తేలితే ఇచ్చేసి మరొకటి తీసుకువెడతానులే."

"అలాగే కానివ్వండి."

"ఔను. కాని, లిప్‌స్టిక్కూ, నెయిల్ పాలిషు— ఇలాంటివన్నీ ఎక్కడమ్ముతాయో నీకు తెలుసా?"

"ఫేషన్ ప్యాలెస్సుంది.చూడండి అక్కడ దొరుకుతాయి."

## 4

లావణ్య తండ్రి కోసం ఎదురుచూసిన ఎంతటికీ ఆయన చెప్పలేక పోవడంతో భోజనం ముగించి తల్లితో "అమ్మా! నెయ్యా, మజ్జిగా అలమారులో పెట్టెయ్యమన్నావా? నువ్వు కూడా తినెయ్య కూడదూ పోనీ"

"మీ నాన్న రాకుండా ఎలా తింటానే? అవన్నీ నేను సర్దుకుంటాలే. నువ్వెళ్ళి చదువుకో." అంది పార్వతమ్మ.

అంతలో వీధిలోంచి "గంగాధరం" అని చిదంబరం పిలుపు వినబడింది.

"ఆయనింకా ఇంటికి రాలేదండి"

"ఎక్కడికో పోయాడైతే. జీతం తీసుకు వస్తానని ఆఫీసులో క్యాషియర్ గదికివెళ్ళేడు ఇంటికే వచ్చాడనుకున్నా తిన్నగా ఇంతరాత్రి ఐనా భోజనానికి రాక పోవడమేమిటి?"

"కాఫీపొడి ఐపోయిందని చెప్పేను." తక్కిన సరుకులుకూడా జాబితా రాసిచ్చాను. కిరాణా కొట్టుకు వెళ్ళివుంటారు."

"నెలకి సరిపడేవి కొని ఏ రిక్షామీదో వేసుకుని మెల్ళిగా వస్తున్నాడన్నమాట... నే వెడతానయితే."

"ఏదైనా పనిమీద వచ్చారాండీ?"

"పెద్దపనేం కాదు, మళ్ళీవస్తాలే," అని పోబోయాడు చిదంబరం,

"ఔను గాని అన్నయ్యగారూ! మీరుకూడా మా లావణ్య విషయంలో కొంచెం శ్రద్ధ పట్టాలి."

"పెళ్ళి సంబంధం చూడమనేనా? అలాగే"

"దానికి పద్దెమిదోఏడు వెళ్ళిం దప్పుడే. బియ్యేస్సీ' కూడాపూర్తయి పోతుందీఏటితో"

"చూద్దాం లెండి వెడతామరి"

అంతలోలావణ్య లోపల్నుంచి."అమ్మోయ్ పిల్లి! పిల్లి!" అని అరిచింది.

పార్వతమ్మ లోనికిపోయి "ఎందుకే అలా అరుస్తావ్?"

లావణ్య నవ్వుతూ "వీధిగుమ్మంలో పెళ్ళి తాంబూలాలు ఇస్తూనిలబడిపోతే ఇక్కడ వంటింట్లో మార్జాలం మజ్జిగ గుటహాయిస్వాహ చేసేస్తుంది!"

"వేళాకోళంగా ఉంది. నీ వ్యవహారమంతా ఎవర్నీ ప్రాధేయ పడకుండా పెళ్ళికొడుకు దొరుకుతాడా?'' అంటూ పార్వతమ్మ మజ్జిగ తప్పేలానుఅలమారులో పెట్టడానికి వెళ్ళింది.

## 5

ఆమె వంటింట్లోంచి తిరిగి వస్తుంటే పడక గదిలోంచి బయటకు వస్తున్న గంగాధరం వెనక గదిలోంచి పిల్లిలా వస్తున్నా రేమిటి? మీరులోపలి కెప్పుడొచ్చారింతకీ?''

ఇప్పుడే వచ్చాను కాని కొంచెం వేణ్ణీళ్ళు పెడతావ్?'

"స్నానం చేద్దామనా? ఇంతరాత్రి భోజనంవేళ దాటిపోయాక నీళ్లేమిటండీ?''

గంగాధరం లావణ్యకు వినబడకుండా, "నువ్వుకూడా పోసుకుందువుగాని''

నేనుకూడానా? ఎందుకూ కొంపతీసిఏదైనా మైల కబురుగాని తెలిసిందేమిటి?''

అతడు చిరాగ్గా "శుభమల్లే నేనేదో చెబుతూంటే ఆ అవాచ్యం మాటేమిటి?''

చెప్పేదేదో సరిగ్గా చెప్పకఆచిరాకేమిటి?'' కిరాణా సరుకులు తెచ్చేరను కున్నాను, ఇంత సేపూ ఎక్కడున్నట్లు?

"నేను నీళ్ళు కాచమని చెపితే, ఈ ప్రశ్నలన్నీ వేస్తూ జాప్యం చేస్తున్నావు శర్వాణీ."

"'శర్వాణా?' ఆవిడెవరు?" అందిపార్వతి.

గంగాధరం నీళ్ళు నములుతూ, "ఆ శర్వాణివి నువ్వే! పార్వతమ్మ చాలా పాత పేరుఅని ఇలా మార్చేశాను"

పార్వతమ్మ నిలదీసి అడిగింది: "నలభై రెండేళ్లొచ్చాక ఇప్పుడు నా పేరు మార్చవలసిన అగత్య మేమొచ్చిందంట?"

అతడు అనునయించాడు, "సరదాలకు వయస్సుతో పనిలేదు ప్రేయసీ"

ఆమె నిర్ఘాంతపోయింది. " 'ప్రేయసీ' ఏమిటీ వింతధోరణి? మత్తుపానీయ మేదైనా పుచ్చుకు రాలేదుకదా కొంపతీసి?"

"'ముందు నీళ్లు కాచవోయ్' అంటే ఇంత తర్క మేమిటి?"

"తర్కం కాకపోతే ఇప్పుడు స్నానమేమిటి? వెళ్ళి కాళ్ళూ చేతులూ కడుక్కురండి: ఇప్పటికే చల్లారిపోయాయి పదార్థాలన్నీ"

గంగాధరం విధిలేక, "ఆల్ రైట్"అంటూ లేచివచ్చాడు. "పతిమాట సతి వినినచో సతిమాట పతియే పాటించవలెను ... వడ్డించు, వచ్చేస్తున్నా." అని పిమ్మట రాగయుక్తంగా

"జనాన్వితమిచ్చోటని జేరబోయి కనియెన్ చంద్రాస్య చక్రస్తనిన్ సతనాభిన్ నవలా నొక మరున్నారీ శిరోరత్నమున్" అని పాడుకుంటూ బాత్‌రూము ప్రవేశించాడు. అక్కడాతనికి మరోపద్యం జ్ఞాపకానికొచ్చింది. "రమణిన్ పల్లవపాణి పద్మనయనన్ రాకేందు చింతాననన్ సమపీనస్తనినస్తినాస్తి నిచికిత్సా హేతు కాంతో దరిన్" అన్ని చదువుతూ తిరిగొచ్చాడు.

"ఎవరండీ ఆ కాంతోదరి?"

"ఇంకెవరు, నువ్వే"

ఆమె చిటపట్లాడుతూ, "అంత వెటకారంగా ఉందన్నమాట నన్నుచూస్తే! నలభైయేళ్లు దాటినదాన్ని వళ్ళువచ్చి పల్లంగా ఉండక కాంతోదరిని ఎలా ఔతాను?"

"నో, నో, డియర్, అలా కోపగించుకోకు, పదార్థాలన్నీ చల్లారి పోయాయన్నావు కదూ. చారు కాస్త వెచ్చబెట్టు, వచ్చేస్తున్నా.

ఈపద్యం విన్నావా ఎప్పుడైనా? 'దీని మెరుంగు చెక్కులును, దీని వెడెంద పిరుందు నందమున్, దీని చొకార పుందునుము, దీని మిటారపు గబ్బిగుబ్బలన్" అంటూ వెళ్ళి పంచమార్చుకొని వచ్చాడు." అంతకన్నా భేషైన సీసపద్య మొకటుంది


రిపబ్లిక్ డే శుభాకాంక్షలు

ఫోన్ : 77971, 77972

# ప్రగతి నికేతన్

బాలబాలికల కాన్వెంట్ స్కూలు

కనకదుర్గా టాకీసు ఎదురురోడ్డు

సూర్యారావుపేట, విజయవాడ-2 మారుతీనగర్ బ్రాంచి, విజయవాడ-4

- ఇంగ్లీషు మీడియం నర్సరీనుండి 5వ తరగతివరకూ

తెలుగు మీడియం నర్సరీ 1 నుండి 7 వరకు రికగ్నైజ్డు తరగతులు

1 నుండి మెట్రిక్ వరకు ఉత్తమ శిక్షణ

హాస్టల్ వసతి కలదు — విద్యతోపాటు క్రమశిక్షణ ప్రత్యేకత!

- అడ్మిషన్ పరీక్షలకు అప్లికేషన్ ఫారములు పాఠశాలఆఫీసులో ఇవ్వబడుచున్నవి.

ప్రాస్పెక్టస్‌కు, హాస్టల్ నిబంధనలకు వెంటనే వ్రాయండి.

కోటగిరి శీతారామమూర్తి B.A.B.ED., హెడ్మాస్టరు. | యలమంచిలి చంద్రశేఖర్ ప్రిన్సిపాల్ M.A,B.ED., L.S.G.D.,

'ముంగాల సింగార ముంగార
మేలు బంగారు లంగా ధరించి'

'లంగా' అనే మాటకు బదులుఇప్పుడు 'లుంగీ' అనాలి. ఏమంటే ఈ రోజులలో బెల్‌బాటమ్స్ స్ట్రెచ్‌ప్యాంట్స్‌తోబాటు లేడీస్‌కి లుంగీ ఫేషనైంది. జాకిట్లూ, బ్లౌజులూ పోయి కుర్తాలొచ్చాయి."

పార్వతమ్మ "మన లావణ్య ఆ రకం డ్రెస్సే కావాలంటుంది. మన సాంప్రదాయానికి విరుద్ధమమ్మా అంటే మొఖం ముడుచుకుంటుంది."

"సాంప్రదాయమేమిటి నాన్‌సెన్స్ దానికీ"

"'దానికి' అని దీర్ఘం తీస్తున్నారు. ఇంకా ఎవరికొ్కందామని? అనిప్రశ్నించిందిపార్వతి గంగాధరం జవాబు రాకుండానే అతని పడకగదిలోనుండి లావణ్య గొంతుక వినిపించింది అమ్మోయ్ చూశావా?"

"ఏమిటే?"

"నువ్వు నాకిప్పట్నుంచీ చీరలు కట్టబెడదామనుకున్నావ్ కదూ! నాన్న నాకు స్ట్రెచ్ పాంటూ, దానిమీదకో బ్యూటిఫుల్ కుర్తాపట్టుకొచ్చాడు చూడు, ఎంతబాగున్నాయో! థాంక్స్ డాడీ థాంక్యూ...ఒక్కడ్రెస్సే కాదమ్మోయ్ లిప్‌స్టిక్కూ, నెయిల్ పాలిషూ—"

గంగాధరం ఆగ్గయి పోయాడు! "అవన్నీ ఎవరు విప్పమన్నారే నిన్ను? అసలు నాగదిలోకి ఎందుకు వెళ్లేవ్?" అని కసురుకున్నాడు.

లావణ్య బిక్క మొహం పెట్టింది. "పెన్సలు చెక్కు కోడానికి బ్లేడుకోసం వెళ్ళి అలమారు తీస్తే అట్టపెట్టెలుకనిపించాయి.ఏమిటో అవి చూశాను "

పార్వతమ్మ "అంత చిరాకు దేనికండీ? దానికోసమేకదా తెచ్చారు?"

గంగాధరం అనాలోచితంగా చటుక్కుని. "దానికోసమని ఎవరు చెప్పారు!"

పార్వతి నిర్ఘాంతపోతూ, "దానికి కాకపోతే ఎవరికి మరి?"

లావణ్య ఆ క్షణంలో "నాక్కాదేమో నమ్మా ఇవి. ఏమంటే, చాలాపెద్ద సైజువిగా ఉన్నాయి."

పార్వతమ్మ "ఏవీ చూడనీయ్; నిజమే ఇవి నీకు బాగా వదులు ఔతాయ్" ఆమె ఒక్క క్షణం కూతురు వెళ్ళడంతోనె రౌద్రి ణియై, ఏమండీ, ఇప్పుడు చెప్పండి! ఎవత్తెకోసం తెచ్చారివి?... ఇప్పుడర్థమైంది! ఇక్కడ నాకళ్ళ బడతాయోనని— ఇంటికొచ్చి నట్టే తెలియకుండా— పిల్లిలా లోపలదూరి అలమారులో దాచేసి వచ్చారన్నమాట! శర్వాణి అని నోరు జారారు కదూ! ఎవరండీ శర్వాణి? అంటే నువ్వేఅని మభ్య పెట్టడమా పైగా? ఆ 'శాతోదరి' 'శిరోరత్నమూ' 'సింగినాదమూ' ఎవత్తో చెప్పండి?... ఇందుకా మీకువేణ్ణీళ్ళ స్నానం. నేను బండ చాకిరీ అంతా చే. ఒళ్ళు తెలియకుండా నిద్రపోయాక ఇవన్నీ పట్టుకు వెళ్ళి సమర్పించి ఆ కళ్యాణితో కులుకుదామను కున్నారన్నమాట, ఇన్నేళ్ళొచ్చాక మీకి పాడుబుద్ధి పుట్టిందేమిటి? తెల్లవారితే కాఫీ పొడి, కందిపప్పులేవు. తెస్తారా?... పెళ్ళికెదిగిన పిల్లకు సంబంధం చూడాలని నేనిదాతుంటే మీకి పోకిరీ పోకడ లేమిటప్పుడు?"

"పార్వతీ!"

ఆమెకు ఉక్రోషంవల్ల గద్గదిక ఏర్పడింది "ఇంకా పార్వతేమిటి? నేను చచ్చిన దానిలో జమ. ఆ శర్వాణి దగ్గరకే దయచెయ్యండి"

అతడు దీనంగా పార్వతీ జంధ్యం పట్టుకు చెబుతున్నాను. ఆ డ్రెస్సూ, ఆ టాయిలెట్ సామానూ— అన్నీ నీ కోసమే తెచ్చాను."

"ఏమన్నారూ, నాకోసమా"?

అతడు లజ్జగా. "ఏం, నాకు నువ్వంటే ప్రేమేకదా"

పార్వతి శాంతించింది. ధోరణి తగ్గించి, "అంత ప్రేమ ఐతే ఓ మంచిచీర తేక ఈ ఇజారూ, కుర్తా యేమిటి?" నోరు నొక్కుకుంటూ, "హవ్వ! ఈ నలభై రెండోయేట.."

అతడు లజ్జగానే, "నలభై రెండు, "నలభై రెండు" అంటూ క్షణక్షణానికీ వయస్సు జ్ఞాపకం చేసుకోవాలేమిటి? చక్కా ఈ డ్రెస్సు వేసుకుని చిన్నదానిలా ఉంటే ఏం పోయిందీ?"

"ఎవరైనా చూస్తే ముక్కుమీద వేలేసుకోరుటండీ? ఎవళ్లైదాకానో ఎందుకూ? మన అమ్మాయే..."

"అమ్మాయి చూడకుండా రాత్రిపూట వేసుకుని పొద్దునే మార్చేసుకోవచ్చుగా? ఈ డ్రెస్సులో నీవు ఎంచక్కా ఇరవైయేళ్ళ హిందీ సినిమా తారలాగుంటావు!"

ఆమె ఫక్కున నవ్వుతూ "మీ అమాయకత్వం బంగారంగానూ! మేకప్ చేసుకుంటే చిన్నవాళ్ళకు మల్లే సినిమాలో నటించడానికి పనికొస్తుందేకాని ప్రాయం ఎక్కణ్ణుంచి పుట్టుకొస్తుంది మళ్ళీ?"

"దానికీ ఉంది మార్గం. 'జీవన సౌరభం' అని ఓ మంచి బుక్కు తెచ్చాను. నేనివన్నీ అనక నీకు రహస్యంగా చూపిద్దామనుకుంటే ఇంత హంగామా చేసి నా సరదా అంతానీళ్ళు కార్చేశావు!"

అంతలో వీధి తలుపు చప్పుడైంది. లావణ్య వెళ్ళితలుపుతీసి "చిదంబరంగారొచ్చారు నాన్నా" అని కేకపెట్టింది.

"వాడొకడూ శకునపక్షిలా!"

"ఆయనేం చేశాడు మధ్య?" అంది పార్వతి. కబుర్లతో కూచోక, త్వరగా పంపేసి రండి భోజనానికి."

గంగాధరం నిస్పృహతో "నాకింక భోజనం వద్దు" అంటూ వీధివైపు వెళ్ళేడు.

"ఏం చిదంబరం?"

"ఏం లేదయ్యా. ఇవాళ జీతం తీసుకున్నా నన్న మాటేగాని చేబదుళ్ళన్నీ తీర్చాక మిగిలినదెంతో లేదు. దాన్ని షావుకారుకిచ్చి బియ్యం వగైరాలు పంపించమనిచెప్పి ఇంటికొచ్చేసరికి మా బావమఱదికి పెండ్లి అంటూ టెలిగ్రాం వచ్చి కూర్చుంది. మా ఆవిణ్ణి పంపడానికి ఓ పాతిక రూపాయలు కావాలి. సర్దుతావేమో అని వచ్చాను. నెలాఖరున ఇచ్చేస్తాను"

"నేను సర్దలేనయ్యా. డ్రెస్సులేవో కొందామని షాపు కెడితే టోలెడై పోయింది."

చిదంబరం మాట వరసకి, 'మీ అమ్మాయికా?' అన్నాడు. గంగాధరం — యదార్థం అది కాకపోయినా, 'ఔను' అన్నాడు.

ఆ మాటవిన్న లావణ్య తల్లివద్దకు పరుగెత్తి, 'ఆ డ్రెస్సు నాకే అంటున్నాడే నాన్న' అంది.

పార్వతమ్మ ఏం చెప్పాలో తోచక క్షణం ఆగి "నీకే సైజు తెలియక పెద్దవి కొనుక్కొచ్చారు" అంది...ఎక్స్‌కర్షను కెలాగా పంపడం లేదు. డ్రెస్సులోనైనా పిల్ల సరదాతీర్చలన్న నిశ్చయంతో ఆమె. నువ్వు వాటిని రేపు తీసుకుపోయి ఇచ్చేసి నీ సైజుకి సరిపోయేవి తెచ్చుకుందుగానిలే"

లావణ్య సంతోషంతో 'నాకు నచ్చిన కలర్సు ఎన్నుకుంటానెంచక్కా!' అంటూ ఆ అట్టపెట్టెలను పట్టుకుపోయి తన టేబులుపైన పెట్టుకుంది.